8,927 హెక్టార్లలో వరి నాట్లు



శ్రీరంగరాజపురంలో సాగులో ఉన్న వరి

గజపతినగరం: సకాలంలో, సమృద్ధిగా వర్షాలు కుర వడంతో గజపతినగరం డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజ న్‌కు సంబంధించి వరి నాట్లు లక్ష్యాల మేరకు దాదాపు పూర్తయ్యా యి. డివిజన్ పరిధిలో వరి సాధారణ విస్తీర్ణం 11,890 హెక్టార్లు కాగా 8,927 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయని, మరికొద్ది రోజుల్లో శతశాతం పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా కేం ద్రాల ద్వారా గ్రామాల్లోనే రైతులకు విత్తనాలను సకాలంలో పంపిణీ చేయడంతో నారు మడులను అనుకున్న సమయానికి రైతులు సిద్ధం చేసుకోగలి గారు. వరుణుడు కూడా కరుణించడంతో నారు పెం పకంలో రైతులకు ఈ ఏడాది ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. చెరువులు, బోరుబావులు ఆధారం



ఎన్.జి.ఆర్.పురంలో పంటకు ఎరువు వేస్తున్న రైతు

గా అన్నదాతలు దమ్ములు చేసి వరినాట్లు వేశారు. గజపతినగరం నియోజక వర్గంలోని బొండపల్లి మండలంలో 2,813 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా 1,748 హెక్టార్లలో, గజపతినగరం మండలం లో 3,630 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా 2,240 హెక్టార్లలో, దత్తిరాజేరు మండలంలో 2,483 హెక్టార్లకు 1,68 9 హెక్టార్లలో వరి నాట్లు పూర్త య్యాయి. మెంటాడ మండలంలో సాధారణ విస్తీర్ణం 2,964 హెక్టార్లు కాగా లక్ష్యానికి మించి 3,250 హెక్టార్లలో నాట్లు వేశారు. అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు ఎరువులు పం పిణీ చేస్తోంది. అలాగే వ్యవసాయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ సాగు సలహాలు అందిస్తూ సస్యరక్షణ చర్యలపై అవ గాహన కల్పిస్తున్నారు. సకాలంలో నాట్లు పూర్తవడం వల్ల ఈ ఏడాది ధాన్యం దిగుబడులు ఆశాజనకంగా ఉండవచ్చని రైతులు అంటున్నారు.

లక్ష్యాన్ని చేరుకుంటున్నాం..



గజపతినగరం డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి సాధారణ విస్తీర్ణం 11,890 హెక్టార్లుగా ప్రభుత్వం లక్ష్యం నిర్దే శించింది. 8,927 హెక్టా ర్లలో ప్రస్తుతానికి నాట్లు పూర్తయ్యాయి. మిగతా 2,963 హెక్టార్లలో కూడా త్వరలో వరినాట్లు పూర్తయ్యే అవకాశం ఉంది. రైతులకు అవసర మైన ఎరువులను రైతుభరోసా కేంద్రాల్లో అం దుబాటులో ఉంచాం.

– కె.మహరాజన్, ఏడీఏ, గజపతినగరం

ఘనంగా పశలమ్మ పండగ



జామి: జామిలో అమ్మవారి గద్దె వద్ద పూజలు చేస్తున్న భక్తులు

జామి: మండల కేంద్రంలో పశలమ్మ పండగను ఆది వారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి గద్దె వద్దకు అంతా చేరుకుని పూజలు చేశారు. చీరలు, పసుపు, కుంకుమ సమర్పించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు.

జగ్గయ్యపేటలో...

వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో పశ లమ్మ పండగను ఆదివారం ఘనంగా నిర్వ హిం చారు. ఏటా ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు పూర్తి కాగానే పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామపెద్దలు చెప్పారు. గ్రామస్తులంతా కలిసి డప్పు వాయిద్యాలతో అమ్మవారి శతకం పట్టువ ద్దకు ఊరేగింపుగా వెళ్లి పూజలు చేశారు. పంటలు సమృద్ధిగా పండాలని, పాడి పశువులు ఆరోగ్యం ఉండేలా చూడాలని అమ్మవారికి మొక్కులు చెల్లిం చుకున్నారు.



వేపాడ: అమ్మవారి శతకం పట్టువద్దకు ఊరేగిం పుగా వెళుతున్న భక్తులు

కనకమహాలక్ష్మి ఆలయంలో ఎంపీ పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



అర్చకుల విశ్రాంతి భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీ

చీపురుపల్లిరూరల్: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారిని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశే ఖర్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాశ్, వైస్ చైర్మన్ కుమార్ ఆయనకు సాదరస్వాగతం పలికారు. ఆలయ అర్చ కులు ఆయనతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఇటీవల ప్రారం భించిన అర్చకుల విశ్రాంతి భవనాన్ని ఎంపీ పరిశీ లించారు. నాయకులు ఇప్పిలి తిరుమల, కర్లపు ఆది నారాయణ, తాడేల ఉమ, అప్పికొండ ఆదిబాబు తదితరులు ఎంపీ వెంట ఉన్నారు.

హెల్త్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గాయత్రీ రూరల్ హెల్త్ సెంటర్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. గాయత్రీ విద్యాపరిషత్ సహకారంతో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను గాయత్రీ కళాశాల కార్యదర్శి సోమరాజుతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో హెల్త్ సెంటర్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు చేరువయ్యాయని, గాయత్రీ విద్యాపరిషత్ యాజమాన్యాన్ని అభినం దించారు. గాయత్రీ కళాశాల కార్యదర్శి సోమరాజు మాట్లాడుతూ హెల్త్ సెంటర్ ద్వారా కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, గైనకాలజీ ప్రసూతి, పీడియాట్రిక్స్, అనస్తీసియ, జనరల్ తదిర వైద్యసేవ లను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందజేయ నున్నామని తెలిపారు.గురుదేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, వైద్యులు సీతారా మయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు జగ్గన్నదొర, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాలి బాటలతో చీడపీడలకు చెక్

వేపాడ: వరి నాట్లు పూర్తయిన పది నుంచి పది హేను రోజుల్లో కాలి బాటలు ఏర్పాటు చేసుకోవా లని, ఇలా చేయడం వల్ల చాలా వరకు పంటలకు చీడపీడల బెడద ఉండదని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ సన్యాసమ్మ అన్నారు. మం డలంలోని చినగుడిపాల గ్రామంలో రైతులు వరి పంట పొలాల్లో ఆదివారం కాలిబాటలు తీయిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రెండు మీటర్ల కు పొలంలో తూర్పు–పడమరకు 30 సెంటీమీటర్ల వెడల్పుతో కాలిబాటలు తీయాల న్నారు. ఇలా చేయడం వల్ల చేనుకు గాలి వెలు తురు బాగా తగులుతుందని, తద్వార దోమపోటును నివారించవచ్చని చెప్పారు. దుబ్బు లకు ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుందని, కిరణజ న్యసంయోగక్రియ బాగా జరిగి అధికదిగుబడులు వస్తాయని అన్నారు. ఐసీఆర్పీలు జి.వెంకటరావు, డెక్క ఈశ్వరరావు పాల్గొన్నారు.



వరి చేనులో కాలిబాటలు తీస్తున్న రైతులు

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

బొండపల్లి: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పం టల సాగు వివరాలను సెప్టెంబర్ 15వ తేదీ లోగా రైతులు ఈ-క్రాప్‌లో నమోదు చేసుకో వడానికి అవకాశం ఉందని ఏఓ పి.వి.మల్లికార్జు నరావు ఆదివారం తెలిపారు. ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను గ్రామాల్లో వీఏఏలు, వీహె చ్‌ఓలు, వీఆర్‌ఓలు సంయుక్తంగా చేస్తున్నారని చెప్పారు. ఇంకా ఎవరైనా రైతులు ఈ-క్రాప్ చేయించుకోకుంటే వెంటనే తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో వీఏఏలు, వీహెచ్ ఓలను సంప్రదించాలని సూచించారు. ఈ- క్రాప్‌లో నమోదైతేనే ప్రభుత్వ కొనుగోలు కేం ద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టం వాటిల్లితే ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని చెప్పారు. ఈ- క్రాప్ నమోదు తప్పనిసరని ఆయన అన్నారు.

నేడు 'స్పందన'

దత్తిరాజేరు: ప్రజాసమస్యల పరిష్కారవేదిక 'స్పందన' కార్యక్రమాన్ని స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్య లపై అర్జీలు అందజేయ వచ్చని, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందు బాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు స ద్వినియోగించుకోవాలని సూచించారు.

ఆధార్‌తో అనుసంధానం చేయించుకోండి

బొండపల్లి: విద్యుత్ వినియోగదారులు తప్పని సరిగా తమ మీటర్ సర్వీస్ నంబర్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయించుకోవా లని ఎలక్ట్రికల్ ఏఈఈ ఆర్.శంకరరావు సూచించారు. దగ్గరలోని మీ-సేవా కేంద్రాలతో పాటు, విద్యుత్ లైన్‌మన్ వద్ద కానీ, లేదా ఏపీ డీసీఎల్ వెబ్‌సైట్‌లో, బిల్ కలెక్టర్ వద్ద కానీ ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం టౌన్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృ ష్ణన్ జాతీయ, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు – 2023 ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు సామాజిక, సాంస్కృతిక , సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ ఈఎస్ఎస్.నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేపల్లి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు ఉత్తమ బోధనతో పాటు సాహిత్య, సాంస్కృ తిక, కళా, క్రీడా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అం దజేస్తామని పేర్కొన్నారు. విద్యాబోధనతో పాటు కల్చరల్, స్పోర్ట్స్, ఆర్ట్స్, యోగా టీచర్స్ అర్హులన్నారు. వివరాలకు 96523 47207 నం బర్‌ను సంప్రదించాలన్నారు.

వేణుగోపాలుడికి ప్రత్యేక పూజలు



అష్టోత్తర కలశాలతో పూజలందుకుంటున్న స్వామివారు

విజయనగరం టౌన్: నగరంలోని సంతపేట జగన్నాథస్వామి ఆలయంలో కొలువైన రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి శ్రావణ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఆది వారం 108 కలశాలతో విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు నరసింహాచార్యులు, పవన్, టీటీడీ వేదపండితులు అనంత వెంకట జగన్నా థాచార్యస్వామి, ప్రసాద్‌శర్మ, మూర్తి, శ్రీనివాస్ స్వామిల నిర్వహణలో విశిష్ట పూజలు నిర్వ హించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కేఎల్. సుధారాణి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో జగన్నాథ సేవా సమితి సభ్యులు దాడి భాస్కరరావు, నానాజీ, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



మాట్లాడుతున్న స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ బుచ్చిరాజు

కొత్తవలస: మండలంలోని 202 కాలనీలో విశాఖప ట్నానికి చెందిన స్పందన చేయూత ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని వైస్ ఎంపీపీ మేలాస్త్రి సరస్వతి ఆదివారం ప్రారం భించారు. స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఇ.బుచ్చిరాజు మాట్లాడుతూ గ్రామంలో వంద మం ది మహిళలను ఎంపిక చేసి ఉచితంగా శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో కుట్టు, అల్లికలు, అడ్వాన్స్ ట్రైనింగ్ కోర్సులు నేర్పనున్నామని చెప్పా రు. గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా తమ ఫౌండేషన్ ద్వారా శిక్షణ కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వైస్ ఎం పీపీ మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగించుకోవాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మేలాస్త్రి అప్పారావు, ఫౌండేషన్ ప్రతినిధి ఈ.సీతారామరాజు, 202 కాలనీ పెద్దలు రాము,మమత,రేఖ లత తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా జలజీవన్ మిషన్ పనులు

- మొదటి విడతలో రూ.6 కోట్లు, రెండో విడతలో రూ.16 కోట్లు మంజూరు

వేపాడ: జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా మం డలంలో ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతు న్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవి ఆదివారం తెలిపారు. మండలంలో మొదటి విడతలో రూ.6 కోట్లతో 50 గ్రామాల్లో పనులు ప్రారంభించామని చెప్పారు. ఇప్పటివరకు 12 గ్రామాల్లో ఇంటింట కుళాయిల ఏర్పాటు పూర్త య్యిందని పేర్కొన్నారు.జమ్మాదేవిపేట, ఎ.కె.జె.పా లెం, బత్తికొంపలు, కుమ్మపల్లి, బి.వి.పాలెం, సోం పురం, జగ్గయ్యపేట, కడకొండ, పెదదుంగాడ, బక్కునాయుడుపేట, దబ్బిరాజుపేట గ్రామాల్లో శత శాతం పనులు పూర్తయ్యాయి. అలాగే ఎస్.ఎస్.ఆర్. పురం, రామస్వామిపేట, ఓబలయ్యపాలెం, వీలుప ర్తి, వెల్దాం, కరకవలసర, కె.జి.పూడి, వేపాడ, పాటూరు, శింగరాయి, బానాది, బల్లంకి, కె.ఆర్.పేట తదితర గ్రామాల్లో పనులు జరుగు తున్నాయి. మండలానికి రెండోవిడతలో మరో రూ.16 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో 70 గ్రామాల్లో పనులు చేపట్టనున్నామని ఏఈ చెప్పారు. టెండర్ పూర్తికాగానే రెండో విడత పనులు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.



కడకొండలో పైపు లైన్ ఏర్పాటుకు కాలువ తవ్వుతున్న కూలీలు (ఫైల్)

గిడుగు రామ్మూర్తి పంతులు మహనీయుడు...

విజయనగరం టౌన్: తెలుగు వ్యవహారిక భాష కోసం తన జీవితమంతా కృషిచేసిన గిడుగు రామ్మూర్తి పంతులు మహనీయుడని విశాఖకు చెం దిన సహృదయ సాహితీ సంస్థ అధ్యక్షుడు శేఖరమం త్రి ప్రభాకరరావు అన్నారు. ఆదివారం స్థానిక గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవర ణలో విజయభావన సాహితీమిత్ర సమాఖ్య 524వ సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన గిడుగు వారి భాషా సేవపై ' తెలుగు భాషకు గొడుగు గిడుగు' అనే అం శంపై ప్రసంగించారు. అనంతరం వక్తను విజయ భావన ప్రత్యేక సల హాదారు డాక్టర్ భైరవ భట్ల విజయాదిత్య ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమానికి డాక్టర్ ఎ.రాఘవరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాల రావు, డాక్టర్ జక్కు రామకృష్ణ, ప్రాతా రాజేశ్వరరావు, నీలాద్రి, ఇబ్రహీమ్ ఖాన్, ప్రసాద్, బాబూజీ, దామరాజు శంకరం, గురజాడ ఇందిర, సోమేశ్వరరావు, తది తరులు పాల్గొన్నారు.



శేఖరమంత్రి ప్రభాకరరావును సత్కరిస్తున్న విజయభావన సంస్థ ప్రతినిధులు

పేద విద్యార్థులకు సహకారం అందించండి



విజయలక్ష్మిని సత్కరిస్తున్న విశ్వ కళాపరిషత్, తిలక్ ఫౌండేషన్ ప్రతినిధులు

విజయనగరం: పేద విద్యార్థుల చదువుకు ప్రతిఒ క్కరూ సహకారం అందించాలని వసతిగృహ విశ్రాం త సంక్షేమ అధికారి ఆచంట విజయలక్ష్మి పిలుపుని చ్చారు. జిల్లాలోని 16 మంది అనాథ బాలికలను చదివించి, వారికి వివాహాలు జరిపించిన విజయల క్ష్మిని విశ్వ కళాపరిషత్, తిలక్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. పట్టణంలోని కణపాక యూత్ హాస్టల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సత్కార గ్రహీత విజయలక్ష్మి మాట్లా డుతూ, పదేళ్ల కిందట తాను సర్వీస్‌లో ఉండగా తల్లి దండ్రులను కోల్పోయి అనాథలుగా తన వద్దకు వచ్చిన ఆడపిల్లలను చదివించి వారికి వివాహాలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం వారు పిల్లాపాపలతో ఆనందంగా ఉన్నత స్థితిలో ఉండడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు. వారం రోజుల కిం దట కూడా ఒక అమ్మాయికి వివాహం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కం దాళ సాయిబాబా, చింతలపూడి త్రినాథరావు, బొ డ్డేపల్లి రామకృష్ణ, జి.దయాకర్, నాగేశ్వరి, నీలాపు సంతోషిణి, ఆదుర్తి రామచందరరావు, ముంగర రామకృష్ణ, రాయి శాంతి, సంజన, తదితరులు పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలి



నూతనంగా ఎన్నికైన ఏఎన్ఎంల నూతన కార్యవర్గ సభ్యులు

విజయనగరం ఫోర్ట్: ఏఎన్ఎంలపై పనిభారం తగ్గిం చాలని యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జగన్‌మోహన్ కోరారు. ఆదివారం స్థానిక ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ కార్యాల యంలో ఏఎన్ఎంల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది, ఇం టర్ విద్యార్హతలతో చాలా మంది ఏఎన్ఎంలు ఉద్యో గాలు సాధించారని, ప్రస్తుతం వీరు విద్యార్హతకు మిం చి బాధ్యతలను మోస్తున్నారని చెప్పారు. ఒత్తిడి పెర గడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఏఎన్ఎం లపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనం తరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా ఎ. మాధవి, ఉపాధ్యక్షులుగా జి.పైడిరాజు, కె. కళావతి, ఎం.పైడిన్న, వెంకటేశ్వ రావు, రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా మూర్తి, కార్య దర్శులుగా భవానీ, ఈశ్వరమ్మ, వెంకటలక్ష్మి, అన్న పూర్ణ , సూర్యకుమారి ఎన్నికయ్యారు.

క్లుప్తంగా

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యసిబ్బంది

జామి: స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మండ లంలోని భీమసింగి బాలాజీ డిగ్రీ కళాశాలలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించా రు. విశాఖపట్నానికి చెందిన ఓమ్ని ఆర్కే ఆస్పత్రి వైద్య సిబ్బంది వైద్యసేవలందిం చారు. మొత్తం 130 మందికి వివిధ వైద్యపరీ క్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ గవర్నర్ ఏ.సతీష్, అధ్యక్షుడు కృష్ణ, సభ్యులు సీహెచ్. రాంబాబు, ఇండియన్‌రెడ్‌క్రాస్ ఎంసీ బాల మురళీ, కళాశాల కరస్పాండెంట్ సూర్యా రావు, స్థానిక సర్పంచ్ జె.లక్ష్మి, గ్రామ పెద్దలు హరిబాబు, సత్యంనాయుడు తదితరులు పాల్గొని, సహాయ సహకారాలు అందజేశారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న యువత

వేపాడ: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన యూత్ పిలు పునిచ్చారు. కొత్త శింగరాయి జంక్షన్ నుంచి అరిగిపాలెం గ్రామ సమీపం వరకు రోడ్డుకు ఇరువైపులా జగ్గయ్యపేట యువకు లు ఆది వారం మొక్కలు నాటారు. యువకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో నాటిన మొక్కలను చాలా వరకు తొలగించడం వల్ల, కొత్తగా మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు.

శంబలనగరి సందర్శన



గాయత్రీమాతను దర్శించుకుంటున్న భట్టి విక్రమార్క దంపతులు, తదితరులు

శృంగవరపుకోట: మండలంలోని రాజీపేట శంబలనగరి ఆశ్రమాన్ని తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టివిక్రమార్క, నందిని దంపతులు, ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమసాగర్‌రావు, మంచిర్యాల డీసీసీ అధ్యక్షు రాలు కె.సురేఖ, హైదరా బాద్‌కు చెందిన కల్యాణ్ కనస్ట్రక్షన్స్ అధినేత వి.మురళీకృష్ణ, రాజేశ్వరి దంపతులు ఆదివా రం సందర్శించారు. గాయత్రీ మాతను దర్శిం చుకున్నారు. వీరికి ఆశ్రమ ప్రతినిధులు జి.ఎ స్.రావు, కె.సదాశివరావు, కిశోర్, మల్లికా ర్జునరావు స్వాగతం పలికారు. ఆశ్రమం విశి ష్టతను వివరించి, జ్ఞాపికలు అందజేశారు.

రూ.78 లక్షలతో దుకాణాల నిర్మాణం



పిల్లర్ల దశలో ఉన్న నిర్మాణ పనులు

కొత్తవలస: మండల కేంద్రంలో వారపు సంత స్థలాన్ని ఆనుకొని కె.కోటపాడు రూట్‌లో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో దుకాణాల నిర్మా ణ (వాణిజ్య సముదాయం) పనులు జోరం దుకున్నాయి. రూ.78 లక్షలతో 14 దుకాణా లను నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ డీఈ సీహెచ్.స్వామినాయుడు తెలిపారు. దుకాణా లను అద్దె ప్రాతిపదికన దక్కించుకునేందుకు ముందుగానే ఔత్సాహికుల రూ.40 లక్షలు డిపాజిట్ల రూపంలో చెల్లించారని ఆయన తెలి పారు. భవనాలకి సంబంధించి పునాదుల నిర్మాణం పూర్తయిందని, మూడు నెలల్లో పనులను పూర్తి చేస్తామని చెప్పారు.

జీతాలు చెల్లించాలి



నిరసనలో పాల్గొన్న ఏపీటీఎఫ్ సభ్యులు

విజయనగరం అర్బన్: జిల్లాలో బదిలీలు, పదోన్నతులు, రేషనలైజేషన్‌లో భాగంగా ఇటీ వల స్థానచలనం పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోట జంక్షన్‌లో ఆదివారం జిల్లా కమిటీ సభ్యులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్య క్షుడు డి.ఈశ్వరరావు, ఎ.సదాశరావు, ఎస్‌వీ పైడిరాజు, ఆర్. కృష్ణ, వై.మధుసూదనరావు, ఎస్.శ్రీదేవి, పి.డి.నాయుడు, కేఎస్ వెంకట రావు, కూర్మారావు, అప్పలనాయుడు, సన్యా సిరావు, ఎం.శ్రీనివాసరావు, బ్రహ్మాజీ, తది తరులు పాల్గొన్నారు.